

సుధాకర్



శృతి



వెలగందుల శ్రీనిధి



అశ్రిత



మైత్రిశ్రీ



అరుణశ్రీ



మనోజ్



రాహుల్



భవానీ



వెన్నెల



సహేదా

# మిమ్స్ జూనియర్ కళాశాల ప్రభంజనం

నస్పూర్, ఏప్రిల్ 22 : మంచిర్యాల పట్టణంలోని మిమ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో అశ్రిత 467, శ్రీనిధి 467, మైత్రి 466, మనోజ్ 466, అరుణశ్రీ 466, రాహుల్ 465, సంజయ్ 465 మార్కులు సాధించారు. బైపీసీలో అఫ్రీన్ 436, హిమవర్షిణి 434, సీఈసీలో ముమీన 489, వైష్ణవి 486, అభిషేక్ 486 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఐ. శృతి 992, అశ్రిత 990, కే. జశ్వంత్ 988, అస్మిత 988, సమన్విత 985, సాయితేజ 982, భవానీ 980 మార్కులు, బైపీసీలో సుధాకర్ 984, వెన్నెల 982, షాహెద సిద్ధిక 981, సీఈసీలో సాక్షి 969, స్పందన 965 మార్కులు సాధించినట్లు మిమ్స్ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ శ్రీనివాసరాజు, డైరెక్టర్లు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రావు, విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు.



జీ శ్రీ తేజ, ఎంపీసీ



సిమ్రాన్ సంతని, ఎంపీసీ



మోయిన ఖానం, బైపీసీ



అక్షయ వర్ధిని, ఎంపీసీ



లిజా తబస్సుమ్, బైపీసీ

# ఇంటర్‌లో వివేకానంద విద్యార్థుల ప్రతిభ

కాగజ్‌నగర్, ఏప్రిల్ 22 : ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కాగజ్‌నగర్ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ హనుక్ తెలిపారు. ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో శ్రీతేజ 470 మార్కులకు గాను 467, సిమ్రాన్ సంతని 465, బైపీసీలో మోయినా ఖానం 440 మార్కులకు గాను 436, రెండవ సంవత్సరం ఎంపీసీలో ఆర్ అక్షయ వర్ధిని 1000 మార్కులకు గాను 986, లిబా తబస్సుమ్ బైపీసీలో 1000 మార్కులకు గాను 983, రుషిక బల్దేవ ఎంఈసీలో 969 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చినట్లు తెలిపారు. కళాశాల మొత్తంగా 90.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తోపాటు అధ్యాపకులు, పట్టణ వాసులు అభినందించారు.




విద్యార్థులను అభినందిస్తున్న రమేశ్ రెడ్డి

# 'శ్రీ చైతన్య' విజయభేరి

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22: ఇంటర్మీడియట్ ఫలితాల్లో కరీంనగర్ శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారని విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కళాశాల ప్రాంగణంలో ఆయన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా విద్యనభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు రాబట్టారన్నారు. అంకితభావంతో కృషిచేస్తే సాధించలేనిది ఏదీలేదని నిరూపించారన్నారు. నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూప్ ఆఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుంచి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్‌గా నిలువడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రమంలోనే కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఎంపీసీలో ఆర్ వైష్ణవి 993, ఏ లాస్వికా 992, జీ శ్రీనిత్య 991, పీ భరత్‌రెడ్డి 991, ఇ అకిరానందన్ 991, బైపీసీలో ఏ అభ్యుదయ 994, ఎస్ భార్గవి 992, పీ స్ఫూర్తిశ్రీ 990, బీ రోహిత్ 990. సీఈసీలో ఏ మధుమిత 961, ఎంఈసీలో మెరుగు భానుప్రకాశ్ 951 సాధించడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే, ఫస్టియర్ ఎంపీసీలో ఏ లక్ష్మీహాసిని 468, జీ శ్రీహిత 467, పీ హాసినిరావు 467, ఎం సాత్విక 467, జీ శ్రీనిధి 467, కే మైత్రి 467 సాధించారని చెప్పారు. కళాశాలకు చెందిన 22మంది విద్యార్థులు 466, 14మంది విద్యార్థులు 465 సాధించినట్లు తెలిపారు. బైపీసీలోలో ఈ అఖిల 437, ఔష సినివాసన్ 437, ఎస్ విఘ్న 436, వీ లహరి 436, ఆర్ అక్షయశ్రీ 436, సీహెచ్ కార్తీక్ 436 సాధించారని, 13మంది విద్యార్థులు 430పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఎంఈసీలో ఎల్ కమలేశ్ కుమార్ 474, సూర మనీష 470, సీఈసీ విభాగంలో టీ హారిణి 492. కే అంజలి 491మార్కులు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్‌రెడ్డి, డీన్ జగన్‌మోహన్‌రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న దాసరి మనోహర్ రెడ్డి

# ట్రినిటీ విజయఢంకా

కమాన్‌చౌరస్తా, ఏప్రిల్ 22 : ఇంటర్ ఫలితాల్లో ట్రినిటీ జూనియర్ కళాశాలలు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజయఢంకా మోగించాయని విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్‌లోని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. సత్తాచాటిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కళాశాలల విద్యార్థుల ఫౌండేషన్ మెరుగుపరుస్తూ, కచ్చితమైన ప్రణాళికతో సిలబస్ పూర్తి చేసి తగినంత సమయం రివిజన్ కోసం ఉపయోగించడం వల్లే విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులు సాధించడానికి వీలయిందన్నారు. ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఒత్తిడిలేని విద్యా విధానం తమ ప్రత్యేకతని, విద్యార్థుల్లో వెనుకబాటుతనాన్ని గుర్తించి సరిచేయడం ద్వారా ఉత్తమ మార్కులు సాధించడం వీలైందని తెలిపారు. ఈ క్రమంలోనే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ ఫలితాల్లో 470కి జీ మదురిమ 468, డీ సిరి వైష్ణవ్య, ఆర్ ఉమాదేవి, వికాశ సాహి, కే శశాంక్, ఎ లహరిక, ఈ అనూష, బీ వైష్ణవి, వీ అర్చన, మేకల వైష్ణవి, ఏ హారిక, కే శ్రీవర్ష, ఎస్ శ్రీజ, పీ రిషిక, జీ శరణ్య, ఫబిత ఐనాయత్, ఏం రశ్మిత, జీ నేహ, పీ నిఖిత 18 మంది విద్యార్థులు 467 మార్కులు, 45 మంది 466 పైన, 67 మంది 465 మార్కులపైన సాధించారన్నారు. మొదటి సంవత్సరం బైపీసీ విభాగంలో పీ సహస్ర, ఎల్ హేమ నందిని 440 మార్కులకు 438 మార్కులు సాధించారని, జీ సౌమ్య, కే విజయలక్ష్మి, సీహెచ్ హాసిని ముగ్గురికి 437 మార్కులు, 16 మంది విద్యార్థులకు 436 మార్కులు, 21 మంది విద్యార్థులు 435 మార్కులు సాధించారన్నారు. సీఈసీ విభాగంలో వై వైష్ణవి 496 మార్కులు, డీ రాహుల్ 490 మార్కులు, ఆర్‌పీ దీపిక 490 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఎంఈసీ విభాగంలో భువనవిజయ్ 479 మార్కులు, ఏ శ్రావణి 467 మార్కులు పొందారని వివరించారు. అలాగే, ఇంటర్ రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో వీ రశ్మిత 995, జీ అజయ్, బీ హితేష్, సీహెచ్ బాలాజి, ఎం సంధ్య, కే ప్రణతి, కే సాయి సంహిత మొత్తం ఆరుగురు 994 మార్కులు, 11 మంది విద్యార్థులు 993 మార్కులు, 21 మంది 992 మార్కులు, 27 మంది 991 మార్కులు, 30 మంది విద్యార్థులు 990 మార్కుల పైన సాధించారని చెప్పారు. రెండో సంవత్సరం బైపీసీ విభాగంలో డీ జోత్స్నశ్రీ 996, వీ మహతి, కే పల్లవి 994 సాధించారన్నారు. నలుగురు విద్యార్థులు 993 మార్కుల పైన, ఏడుగురు విద్యార్థులు 992 మార్కులపైన, 12 మంది 991 మార్కుల పైన 16 మంది 990 మార్కులపైన సాధించారని చెప్పారు. రెండో సంవత్సరం సీఈసీలో విభాగంలో ఏ శృతి 981, ఎంఈసీ విభాగంలో దేశక శర్మ 980 మార్కులు సాధించారని హర్షం వ్యక్తం చేశారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర ప్రజలకు న్యాయం

సిర్పూర్(యూ), ఏప్రిల్ 22: బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందని ఆ పార్టీ సిర్పూర్(యూ) మండల అధ్యక్షులు తొడసం ధర్మరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ జెండాను ఎగుర వేశారు. అనంతరం బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పోస్టర్‌ను విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆత్రం భగవంత్‌రావు, కుమ్ర భీంరావు, ఓంప్రకాశ్, వెంకట్రావు, భుజంగ్‌రావు ఉన్నారు.



మంచిర్యాలకు తాగునీరు సరఫరా చేసే మిషన్ భగీరథ గ్రిడ్ చుట్టూ కనిపించని ప్రాజెక్ట్ నీరు

# తాగునీటి కష్టాలు తప్పవా?

**ఎల్లంపల్లిలో అడుగంటిపోతున్న జలాలు**

**గతేడాది పరిస్థితులు పునరావృతమయ్యే దుస్థితి**

**మంచిర్యాల జిల్లాకు నీటి సరఫరాకు చర్యలు కరువు**

**ఇబ్బందులు తలెత్తకముందే మేల్కొంటారో లేదో !**



ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లో 142 మీటర్లు చూపిస్తున్న నీటి మట్టం

మంచిర్యాల, ఏప్రిల్ 22 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): మంచిర్యాల జిల్లా వాసులకు ఈ ఎండాకాలం తాగునీటి తిప్పలు తప్పేలా లేవు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో రోజురోజుకూ నీటి నిల్వలు అడుగంటిపోతున్నాయి. ప్రాజెక్ట్ మొత్తం కెపాసిటీ 20.175 టీఎంసీలు కాగా మంగళవారం నాటికి 8.746 టీఎంసీలకు తగ్గింది. గతేడాది ఇదే సమయానికి ప్రాజెక్ట్‌లో 8 టీఎంసీల నీరు ఉంది. అంటే దాదాపు గతేడాది పరిస్థితి ప్రస్తుతం నెలకొన్నది. ఉన్న కొద్దిపాటి నీటిలో ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్ 330 క్యూసెక్కులు, ఎన్టీపీసీకి 121 క్యూసెక్కుల నీటిని ప్రతి రోజూ వాడుతున్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ పట్టణాలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసేందుకు 81 క్యూసెక్కుల నీరు వినియోగిస్తున్నారు. ఇవి కాకుండా ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రస్తుతం 91 క్యూసెక్కుల నీరు ఆవిరైపోతున్నది. ప్రస్తుతం ఉన్న నీరు ఎండాకాలంలో తాగునీరు సరఫరా చేసేందుకు మాత్రమే సరిపోయేలా ఉంది. దీంతో గూడెం లిఫ్ట్‌తో పాటు నంది, వేమ్నూర్ పంప్ హౌస్‌లకు నీటి సరఫరాను నిలిపివేశారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మరో వారం రోజుల్లో ప్రాజెక్ట్ నీటి మట్టం డెడ్‌స్టోరేజీకి వెళ్లే ప్రమాదం ఉందని ప్రాజెక్ట్ అధికారులు అంటున్నారు.

### మంచిర్యాల గ్రిడ్ పరిస్థితి ఏంటి..?

గతేడాది సైతం ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో మంచిర్యాలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారుల ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం మంచిర్యాల పట్టణానికి తాగునీటి సరఫరా చేసే ఇన్‌టెక్‌వెల్ దగ్గర నీరు లేకుండా పోయింది. ఇక చిన్న కాలువ నుంచి నీరు వస్తున్నాయి. ప్రాజెక్ట్‌లో నీరు తగ్గితే ఆ కాలువ నీళ్లు ఎంత దాకా వస్తాయో తెలియని పరిస్థితి. గతేడాది ప్రాజెక్ట్‌లో నీరు ఉన్న దగ్గరి నుంచి ఇన్‌టెక్‌వెల్ దాకా కాలువలు తీశారు. మోటార్ల సాయంతో నీటిని చేరేలా చేశారు. ఈ ఏడాది అలాంటి చర్యలేవీ ఇప్పటి దాకా చేపట్టినట్లు కనిపించడం లేదు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఈ సారి నీరు ఎన్ని రోజులు ఉంటుందనే విషయంపై స్పష్టత కరువైంది. మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లోని దాదాపు 330 గ్రామ పంచాయతీలు, 20 తండాలు, గూడేలకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌లోని మిషన్ భగీరథ గ్రిడ్ నుంచే తాగునీరు సరఫరా అవుతుంది. జిల్లాలో ప్రతి రోజూ 6.75 ఎల్ఎండీ నీరు అవసరం అవుతుంది. రెండేళ్ల క్రితం రుతుపవనాలు ఆలస్యమైనప్పుడు ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఈ సమయానికి 8 టీఎంసీల నీరు ఉంది. కానీ అప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టును నింపుకునే అవకాశం ఉండడంతో సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు కలగలేదు. కాళేశ్వరంలో ఎత్తిపోస్తే ఎల్లంపల్లి మొత్తం నిండిపోయేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సాగునీటి నిర్వహణలో పూర్తిగా విఫలమైన సర్కార్ మేడిగడ్డ పిల్లర్‌ను రిపేర్ చేయకపోవడంతో ఎల్లంపల్లి ఎండిపోవాల్సిన దుస్థితి వచ్చింది. రెండేళ్ల క్రితం ఇదే సమయానికి బెడ్ లెవల్ 145 అడుగుల నీటితో నిండుకుండను తలపించిన ఎల్లంపల్లి ఇప్పుడు డెడ్‌స్టోరేజీకి చేరువ కావడం ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికైనా అధికారులు తాగునీటి సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోకపోతే మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల్లో నీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉంది.

# సివిల్స్‌లో బోదంపల్లి వాసికి 949వ ర్యాంకు



రాంటెంకి సుధాకర్

కౌటాల, ఏప్రిల్ 22 : యూపీఎస్సీ ఫలితాల్లో కౌటాల మండల వాసి ఆల్ ఇండియా 949వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. మండలంలోని బోదంపల్లికి చెందిన రాంటెంకి సోమయ్య-ప్రమీల రెండవ కుమారుడు సుధాకర్. వ్యవసాయదారులైన సోమయ్య- ప్రమీల దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు. రెండవ కుమారుడు సుధాకర్ ఇటీవల విడుదలైన గ్రూప్-4, 3, 2లలో ర్యాంకులు వచ్చినప్పటికీ వాటికి వెళ్లకుండా సివిల్స్ లక్ష్యంగా ప్రయత్నించాడు. సుధాకర్ 1, 2 తరగతులు గ్రామంలో చదివి ఆ తర్వాత 3 నుంచి 5వ తరగతి వరకు కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివాడు. ఆ తరువాత సిర్పూర్ రెసిడెన్సియల్‌లో సీటు సాధించి 6 నుంచి 10వ తరగతి వరకు అక్కడ పూర్తి చేశాడు. ఇంటర్మీడియెట్ హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలో, కరగ్‌పూర్‌లో ఐఐటీ పూర్తి చేశాడు. సివిల్స్ సాధించాలనే పట్టుదలతో హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో 2 సంవత్సరాలుగా ప్రిపేర్ అవుతున్నాడు. మంగళవారం విడుదలైన సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 949వ ర్యాంకు సాధించి తన కలను నిజం చేసుకున్నాడు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి తాను ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడినట్లు తెలిపాడు. మారుమూల మండలం నుంచి రాంటెంకి సుధాకర్ సివిల్స్‌లో సత్తా చాటడంతో మండల వాసులంతా ఆయనను అభినందించారు.



రజతోత్సవ సభ పోస్టర్లను విడుదల చేస్తున్న బీఆర్ఎస్ జన్నారం మండల నాయకులు

# రజతోత్సవ సభను జయప్రదం చేయండి

జన్నారం, ఏప్రిల్ 22 : ఈ నెల 27న వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ ఆదేశాల మేరకు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ జన్నారం మండల నాయకులు పోస్టర్లను విడుదల చేశారు. సభకు మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, ఫజల్‌ఖాన్, మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్ కుమార్, నర్సాగౌడ్, జాడి గంగాధర్, జే మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పేరం శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


